GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 09-06-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# హైదరాబాద్‌కు మహర్దశ

## బాచుపల్లి ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సీఎం.. కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన




**హైదరాబాద్ : (క్రైం మిర్రర్)**

మహానగరంలో రవాణా సౌలభ్యాన్ని మరింత మెరుగుపరచడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ సంయుక్తంగా చేపట్టిన పలు కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాచుపల్లి ఫ్లైఓవర్‌ను ప్రజలకు అంకితం చేయడంతో పాటు, సుమారు రూ.255 కోట్లకు పైగా వ్యయంతో కూడిన కొత్త ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. పశ్చిమ హైదరాబాద్ కారిడార్‌లో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించి, రోడ్డు భద్రతను పెంపొందించేందుకు ఈ ప్రాజెక్టులు ఎంతో దోహదపడతాయని ప్రభుత్వం పేర్కొంది.

**అందుబాటులోకి వచ్చిన బాచుపల్లి ఫ్లైఓవర్ (రూ.65.53 కోట్లు)**

మియాపూర్ క్రాస్‌రోడ్స్ నుండి గండిమైసమ్మ వైపు వెళ్లే ప్రయాణికులకు ఇకపై ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. బాచుపల్లి క్రాస్‌రోడ్స్ వద్ద హెచ్ఎండీఏ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఫ్లైఓవర్‌ను సీఎం ప్రారంభించారు. ఈ ఫ్లైఓవర్ 1.30 కిలోమీటర్ల పొడవు, 17.5 మీటర్ల

మిగతా 2లో





# మృగశిర కార్తెతో పలక'(వ)రించిన' వానలు..!!

2లో

- మండుతున్న భానుడి నుంచి ప్రజలకు ఉపశమనం
- పొలాల బాట పట్టేందుకు సిద్ధమైన రైతులు..సాగుపై పెరిగిన ఆశలు

# మెదక్ జిల్లా అభివృద్ధి చెందలేదంటే మొదటి ముద్దాయి

- జహీరాబాద్ ఎంపీ ఎవరో కూడా కవితకు తెలియదు
- పదేళ్లు బుల్లెట్ ట్రైన్ వస్తుందని ప్రచారం చేసుకుని ఇప్పుడు నెపం బీజేపీపై నెడుతున్నారు
- సింగూర్ కట్టపై కుర్చీ వేసుకుని కూర్చుంటానన్న కేసీఆర్ ఒక్కరోజైనా అక్కడికి వెళ్లారా..?
- వార్తల్లో ఉండేందుకే జగ్గారెడ్డి, హరీష్ రావు, రఘునందన్ రావులను టార్గెట్ చేస్తున్నారు
- తెల్లాపూర్‌ను తెలంగాణపురంగా మారుస్తానన్న హామీ ఏమైంది..?
- దుబ్బాకలో ఆరడుగుల బుల్లెట్‌ను ఓడించింది రఘునందన్ రావే
- నీకు, నీ బావకు ఏమైనా ఉంటే మీరు మాట్లాడుకోండి.. మధ్యలో నన్నెందుకు లాగుతున్నావు..?
- కవిత నువ్వు ఎమ్మెల్యేవా.. ఎంపీవా.. నిన్ను మేమెందుకు ఫేమస్ చేయాలి..?
- నా నోట్లో నోరు పెడితే నీ గురించి కూడా చెబుతా
- ఈట్ కా జవాబ్ పత్తర్ సే దేయింగే
- ఆలు లేదు.. సూలు లేదు.. కొడుకు పేరు సోమలింగం అన్నట్టుగా అధికార కలలు కంటున్నారు
- ఇతరులపై మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలి
- కవిత వ్యాఖ్యలపై రఘునందన్ రావు ఘాటు విమర్శలు



2లో

# మెదక్ జిల్లా అభివృద్ధి చెందలేదంటే మొదటి ముద్దాయి కేసీఆరే

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 08:** ఎల్లలు తెలువని నాయకురాలు, ఏ ఎంపీ స్థానానికి ఎవరు ఎంపీగా ఉన్నారో కనీసం అవగాహన లేకుండా ఉన్న తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత ఏది పడితే అది మాట్లాడటం సబబు కాదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం టీఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమంలో పటాన్‌చెరు, సంగారెడ్డిలో కవిత చేసిన వ్యాఖ్యలకు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని, భారతీయ జనతా పార్టీ నాయకులుగా సాంప్రదాయాన్ని గౌరవించే వ్యక్తులుగా, ఆడబిడ్డకు గౌరవం ఇచ్చే సద్దుదేశంతో కవిత ఏమి మాట్లాడినా తాము మాత్రం మర్యాదగానే మాట్లాడుతామని స్పష్టం చేశారు. ఒక ఎంపీని పట్టుకొని ఎడిపడితే అది మాట్లాడుతాడు రఘునందన్ రావు అని కవిత చెప్పడాన్ని ఆక్షేపించారు. మీ నాన్న మాజీ సీఎం కేసీఆర్ కూడా “ఆంధ్రోళ్ల బిర్యానీ పెండ లేక ఉంటది” అని అన్నప్పుడు నువ్వు ఎక్కడ ఉన్నావని ప్రశ్నించారు. మీ అన్న, మీ నాన్న మీరు ఒర్లి నప్పుడు ఒడికి పోయావని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాము ఒర్లి నప్పుడు మంచిగానే అనిపించింది కానీ ఇప్పుడు మాట్లాడే ఒర్లి నట్టు అనిపిస్తుందా అని ప్రశ్నించారు. జహీరాబాద్ ఎంపీ ఎవరో కూడా కవితకు తెలియదని, తాను జహీరాబాద్ ఎంపీ కాదన్న సంగతి కూడా ఆమెకు తెలియదని ఎద్దేవా చేశారు. జహీరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్ వస్తుందని భారతీయ జనతా పార్టీ నాయకులు ఎప్పుడూ చెప్పలేదని గుర్తు చేశారు. పదేళ్లు బీఆర్ఎస్ వాళ్లే బుల్లెట్ ట్రైన్ వస్తుందని ప్రచారం చేసుకొని ఇప్పుడు ఆ నెపం తమపై నెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. సంగారెడ్డిలో మాట్లాడేటప్పుడు మెదక్ ఎంపీ గురించి మాట్లాడాలని, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ గురించి తనను అడిగితే ఎలా అని ప్రశ్నించారు. కవితకు స్క్రిప్ట్ రాసిచ్చేవారు అక్కలతో రాసివ్వాలని ఎద్దేవా చేశారు. జహీరాబాద్‌లో నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం నిమ్జ్ తెచ్చిందని గుర్తు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న మీరు, మీ నాన్న కేసీఆర్ ఏం పనులు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. సింగూర్ ప్రాజెక్ట్ గురించి 2014 ఎన్నికల్లో జోగిపేటలో జరిగిన సభలో కేసీఆర్ మాట్లాడుతూ సింగూర్ కట్ట మీద కుర్చీ వేసుకొని కూర్చుంటానని, అప్పుడు సింగూర్ ఎలా శుద్ధి కాదో చూస్తామని చెప్పారని గుర్తు చేశారు. అయితే తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ఒక్కరోజు కూడా సింగూర్ కట్ట మీద కుర్చీ వేసుకొని కూర్చోలేదని విమర్శించారు. కేసీఆర్‌కు సింగూర్ కొర్రమీనులు తినే టైం లేదని, కానీ ఆంధ్రకు వెళ్లి రాయలసీమను రత్నాలసీమ చేస్తానని రోజా ఇంట్లో రొయ్యలు, చేపలు తిని వచ్చాడని విమర్శించారు. కవిత ఏడేళ్ల తర్వాత తెలంగాణ ఉద్యమంలోకి వచ్చిందన్నారు. ఈ రోజు సంగారెడ్డికి వచ్చి జగ్గారెడ్డి, దామోదర్ రాజనర్సింహ, రఘునందన్ రావు, హరీష్ రావును తిడితే వారు తిరిగి తిడుతే వార్తల్లో ఉండొచ్చనే ప్రయత్నం తప్ప ఎక్కడుంది టీఆర్ఎస్ అని ప్రశ్నించారు. ఎక్కడ పోటీ చేస్తావు, ఎక్కడ గెలుస్తావు అని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చి ఉచిత విద్య, ఉచిత వైద్యం ఇస్తామని చెప్పడం వెటకారంగా ఉందన్నారు. తెల్లాపూర్‌ను తెలంగాణపురంగా మారుస్తానని ఇచ్చిన హామీ ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఉచిత విద్య, ఉచిత వైద్యం ఇవ్వకపోతే తెలంగాణ శాసనానికి కట్టేసి కొట్టండని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.



రఘునందన్ రావు బీఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కయ్యాడని కవిత చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ఏ పూట ఓసీలో ఉండి మాట్లాడుతున్నారని విమర్శించారు. దుబ్బాకలో ఆరడుగుల బుల్లెట్‌ను ఓడగొట్టింది రఘునందన్ రావేనని గుర్తు చేశారు. నీకు, నీ బావకు ఏమన్నా ఉంటే మీరు మాట్లాడుకోండి, మధ్యలో నన్నెందుకు లాగుతున్నావని ప్రశ్నించారు. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో మెదక్ జిల్లాలో ఒక్క జిల్లా పరిషత్ సమావేశానికి కూడా హాజరు కాలేదని విమర్శించారు. ఐదు కోట్ల ప్రభుత్వ సొమ్ముతో బస్సు కొన్న మీ నాన్న ఒక్కరోజైనా మెదక్ పర్యటన చేశారా అని ప్రశ్నించారు.

కవిత నువ్వు ఎమ్మెల్యేవా, ఎంపీవా? నిన్ను మేమెందుకు తిట్టాలి, నిన్ను ఎందుకు ఫేమస్ చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి బిడ్డగా మెదక్ జిల్లాకు ఎప్పుడైనా వచ్చావా? మెదక్ జిల్లా అభివృద్ధిలో నీ పాత్ర ఏంటని ప్రశ్నించారు. నా నోట్లో నోరు పెడితే నీ గురించి కూడా చెబుతానని అన్నారు. రఘునందన్ రావు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి పనిచేస్తాడని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మరి నువ్వు ఎవరితో కలిసి పనిచేస్తున్నావు, జాగృతి పెట్టినప్పుడు ఎలా ఉన్నావు, ఇప్పుడు ఎలా ఉన్నావు అని ప్రశ్నించారు. లాలూచీ రాజకీయాలు మీ కుటుంబ సభ్యులు చేశారని, తాము కాదని విమర్శించారు. రాయపోలు పోలీస్ స్టేషన్ ఎందుకు కట్టలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. వేల కోట్లు ఖర్చు పెట్టిన కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని తాను ఓడించానని అన్నారు. ఇకపై సంగారెడ్డికి వచ్చి తన గురించి మాట్లాడితే “ఈట్ కా జవాబ్ పత్తర్ సే దేయింగే” అంటూ హెచ్చరించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తావా అంటూ ఎద్దేవా చేశారు. “ఆలు లేదు, సూలు లేదు, కొడుకు పేరు సోమలింగం” అన్నట్టుగా ఇప్పుడే అధికారంలోకి వస్తానని కలలు కంటుందని విమర్శించారు..మీ కుటుంబంలో ఆస్తుల పంచాయతీ ఉంటే మీరే చూసుకోండి, మధ్యలో నన్ను లాగొద్దని హెచ్చరించారు. ఒకవేళ మెదక్ జిల్లా అభివృద్ధి చెందలేదని కవిత ఆరోపిస్తే దానికి మొదటి ముద్దాయి కేసీఆరేనని మండిపడ్డారు. ఎందుకంటే 1985 నుంచి 2001 వరకు ఉమ్మడి మెదక్ జిల్లాలో వరుసగా ఎమ్మెల్యేగా ఉన్నది కేసీఆరేనని గుర్తు చేశారు. కొల్లూరు, పోచారం, సుల్తాన్‌పూర్ ఔటర్ రింగ్ రోడ్డుకు ఎందుకు సర్వీస్ రోడ్లు వేయలేదని ప్రశ్నించారు. ఇక ముందు ఇతరులపై మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని కవితకు హితవు పలికారు.

# పేద ప్రజల ఆరోగ్య రక్ష... మెరుగైన వైద్య చికిత్సకై ఎల్వోసీ పత్రాల అందజేత

**కుత్బుల్లాపూర్, జూన్ 08 (క్రైమ్ మిర్రర్) :** పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ ద్వారా కుత్బుల్లాపూర్ డివిజన్ చెరుకుపల్లి కాలనీకి చెందిన వి.వి.రమణా రెడ్డి తండ్రి వి.రామకృష్ణ రెడ్డికి రూ. 2,20,000/- (రెండు లక్షల ఇరవై వేల రూపాయలు) మంజూరు చేయించగా సోమవారం చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ డివిజన్ కు చెందిన నాయకులు సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ పత్రాలను లబ్ధిదార కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతీ పేదవారికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రజా సేవకై పనిచేసే నాయకులు మన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అని అన్నారు. కావున అర్హులైన ప్రతీ పేదవారు మెరుగైన వైద్యం కోసం ఎల్వోసీ సదుపాయాన్ని




సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, ఎండి.నజీరుద్దీన్, ఆంజనేయులు, కొత్త నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృగశిర కార్తెతో పలక'(వ)రించిన' వానలు..!!

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** రైతులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే మృగశిర కార్తె రోజునే మహాదేవపూర్ మండలంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురవడం రైతుల్లో ఆనందాన్ని నింపింది. గత కొన్ని వారాలుగా భానుడి ప్రతాపంతో ఉక్కపోత, అధిక ఉష్ణోగ్రతలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ వర్షాలు ఊరటనిచ్చాయి. సోమవారం మధ్యాహ్నం నుంచి ఆకాశం మేఘావృతమై, సాయంత్రం సమయంలో పలుచోట్ల మోస్తరు వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఎండల నుంచి ఉపశమనం పొందారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఈ వర్షాన్ని వ్యవసాయానికి శుభసూచకంగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో వర్షాలు కురవడం రైతులకు ఎంతో అనుకూలంగా మారింది. పొలాలను దున్నడం, విత్తనాల సిద్ధం, సాగు పనులు చేపట్టేందుకు ఈ వర్షం ఉపయోగపడుతుందని రైతులు చెబుతున్నారు. చెరువులు, కుంటలు, చిన్న నీటి వనరుల్లోకి కూడా కొంత మేర నీరు చేరడంతో భూగర్భ జలాల మట్టం పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. మరోవైపు ఎండల కారణంగా వేడెక్కిన రహదారులు, భవనాలు చల్లబడటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వర్షంతో పాటు వీచిన చల్లని గాలులు వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చాయి. వ్యాపారులు, కూలీలు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు వర్షాన్ని స్వాగతించారు.

# హైదరాబాద్‌కు మహర్దశ

వెడల్పుతో 4 లేన్ల రహదారిగా నిర్మించబడింది. ఇందులో 19 పియర్లు/అబట్‌మెంట్‌లను ఉపయోగించారు. స్థానిక ట్రాఫిక్ కోసం ఇరువైపులా కలిపి మరో 1.30 కి.మీ. పొడవైన రెండు లేన్ల స్లిప్ రోడ్లను కూడా అందుబాటులోకి తెచ్చారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న బాచుపల్లి ప్రాంతంలో దీనివల్ల ప్రయాణ సమయం భారీగా తగ్గనుంది.

**మూసీ నదిపై వంతెనల నిర్మాణం (రూ.229 కోట్లు)**

ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం.18కూ సమీపంలో, మూసీ నదిపై కొత్తగా ప్రధాన వంతెనల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ఉన్న లో-లెవల్ కాజ్‌వేలు వరదల సమయంలో మునిగిపోతుండటం, నంది సర్కిల్ వద్ద ట్రాఫిక్ జాం అవుతుండటంతో హెచ్‌జీసీఎల్ ఈ ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఎగ్జిట్ 18కూ ఇంటర్‌చేంజ్ నుండి నార్సింగి రింగ్ రోడ్ వరకు కొత్త సర్వీస్ రోడ్, ప్రధాన వంతెనల నిర్మాణం, అప్రోచ్ రోడ్ల ఎత్తు పెంపు, డ్రైనేజీ రక్షణ పనులు చేపట్టనున్నారు. ఈ వంతెనల ద్వారా నార్సింగి, కోకాపేట్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలకు అన్ని కాలాల్లో నిరంతర రవాణా సౌకర్యం లభిస్తుంది. ఈ ప్రాజెక్టుకు పరిపాలనా అనుమతులు లభించగా, త్వరలోనే టెండర్లు పిలవనున్నారు.

**నానక్‌రామ్‌గూడ - గచ్చిబౌలి ఓఆర్ఆర్ రోడ్డు విస్తరణ (రూ.26.50 కోట్లు)**

ఐటీ కారిడార్‌లో నిత్యం ఎదురయ్యే ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు నానక్‌రామ్‌గూడ నుండి గచ్చిబౌలి వరకు 1.75 కి.మీ. పొడవునా ఓఆర్ఆర్ ఎడమ ప్రధాన రహదారి విస్తరణ పనులకు పునాది రాయి పడింది. అదనపు లేన్ ఏర్పాటుతో పాటు ప్రస్తుతం ఉన్న వెహికల్ అండర్‌పాస్‌లు , కల్వర్టుల విస్తరణ మరియు జంక్షన్ల అభివృద్ధిని చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టు పనులను ఎం/ఎస్ సుధాకర ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు అప్పగించారు. దీనివల్ల ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఐటీ కారిడార్‌కు వెళ్లే ఉద్యోగులకు ప్రయాణ సమయం కలిసి రానుంది.



# పంచాయతీ కార్యదర్శి సురేష్‌కు ఘన వీడ్కోలు..!!

- కార్యదర్శి సురేష్ సేవలను కొనియాడిన వార్డ్ సభ్యుడు శ్రావణ్

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూరుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన సురేష్ బదిలీ కావడంతో గ్రామంలో సోమవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది కలిసి సురేష్‌ను శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి గ్రామ ప్రజల మన్ననలు పొందారని పలువురు పేర్కొన్నారు. సురేష్ మాట్లాడుతూ, నస్తూరుపల్లి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేనని తెలిపారు. తన విధి నిర్వహణకు తోడ్పాటునందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు శ్రావణ్, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లాయగూడెంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**ఆత్మకూరు(ఎం),జూన్8/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయగూడెం గ్రామంలో సోమవారం రోజు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రజల భాగస్వామ్యం సహకారంతోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో రాములునాయక్ అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరాముల రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల గురించి గానీ, కరెంటు సమస్యల గురించి వివిధ సమస్యల గురించి ఈ కార్యక్రమంలో మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, సెక్రటరీ శ్రీనివాస్, ఏఈఓ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ,వివిధ స్థాయిల అధికారులు,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు గ్రామప్రజలు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాళేశ్వరం అటవీ ప్రాంతంలో గుప్తనిధుల వేట..ఇద్దరు అరెస్ట్

- ఆరు నెలలుగా గుప్తనిధుల అన్వేషణ
- ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం.. కేసు నమోదు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** కాళేశ్వరం అటవీ ప్రాంతంలో గుప్తనిధుల కోసం చట్టవిరుద్ధంగా అన్వేషణ జరుపుతున్న ఇద్దరు వ్యక్తులను భూపాలపల్లి జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలోని సీసీఎస్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసుల సమాచారం మేరకు, కాళేశ్వరం అటవీ ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు గత ఆరు నెలలుగా కాళేశ్వరం పరిసర ప్రాంతాల్లో గుప్తనిధుల కోసం అన్వేషణ చేపడుతున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి గుప్తనిధుల అన్వేషణకు ఉపయోగిస్తున్న పలు ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అరెస్టు చేసిన వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం



కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు సీసీఎస్ సీఐ రమేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, గుప్తనిధుల పేరుతో ప్రజలను మోసం చేయడం, అటవీ ప్రాంతాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# సీతక్క కృషితో స్త్రీ శిశు సంక్షేమానికి పెద్ద పీట

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో మంత్రి ధనసరి సీతక్క కృషితో రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా స్త్రీ శిశు సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి పెద్దపీట వేసినట్లు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన అంగన్వాడి కేంద్రాన్ని ప్రత్యేక పాలన అధికారిణి టి.విజయలక్ష్మితో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు శాశ్వత ప్రాతిపదికన నూతన అంగన్వాడి భవనాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అకినేపల్లి మల్లారం గ్రామం నుండి మరో నూతన అంగన్వాడి కేంద్రం భవనం మంజూరుకు ఇప్పటికే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. మహిళా భద్రత శిశు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ములుగు జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా మంత్రి సీతక్క సహకారంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే బాల బాలికలకు ప్రభుత్వం నుంచి అందించే బాలామృతం వంటి పౌష్టికాహారాన్ని సమర్థవంతంగా అందించి పిల్లల చేరిక సంఖ్యను మరింత పెంపొందించాలని స్థానిక అంగన్వాడీ టీచర్లకి తెలిపారు.

**మేరీ పద్మ సేవలు మరువలేనివి**

అంగన్వాడీ విధుల్లో మేరీ పద్మ సేవలు మరువలేనివని సాంబశివరెడ్డి అన్నారు. అకినేపల్లి మల్లారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో అకినేపల్లి మల్లారం అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వర్తించి ఇటీవల పదవి విరమణ పొందిన మేరీ పద్మని నాసిరెడ్డి సాంబశివరెడ్డి శాలువాలతో



ఘనంగా సన్మానించి వికాస్ అగ్రి ఫౌండేషన్ మరియు వివేక ఎఫ్పిఓ సంస్థల నుండి రూ, 10,000 చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు. 40సంవత్సరాలుగా తమ గ్రామానికి సేవలు అందించిన మేరీ పద్మని సత్కరించుకోవడం తన విధిగా భావిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి టీచర్ గా పదవి విరమణ పొందిన మేరీ పద్మకు మంత్రి సీతక్క సహకారంతో ఇందిరమ్మ ఇల్లు,వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేస్తామని సాంబశివరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మరియు అకినేపల్లి మల్లారం ప్రత్యేక పరిపాలనాధికారి విజయలక్ష్మి గ్రామ పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి ఎట్టి. రాంబాబు అంగన్వాడీ టీచర్లు జక్క వజ్రం,అప్పిన బోయిన సరళ, లక్కీ సుమలత స్థానిక కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ, కటుకూరి శేషయ్య, నాసిరెడ్డి వెంకటరెడ్డి, చెట్టుపల్లి రాజు, పెసా కమిటీ గ్రామ కోఆర్డినేటర్ డబ్బుల ముత్యాలరావు, జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ మస్తాన్, కారోబార్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య విఓ కటుకూరి శ్రీదేవి ఆశా వర్కర్ పరిషక కృష్ణవేణి స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ శాసన సభ్యులు కొమ్మిడి నర్సింహారెడ్డిని పరామర్శించిన గాదె నరేందర్ రెడ్డి

**ఆత్మకూరు(ఎం),జూన్ 8/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కొమ్మిడి నర్సింహారెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని వారిని బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి గాదె నరేందర్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు . అనంతరం మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు . వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు . భగవంతుని ఆశీర్వాదంతో పెద్దలు కొమ్మిడి నర్సింహారెడ్డి తొందరగా కోలుకోవాలని కోరుకున్నారు



# ధర్నా కార్యక్రమంను జయప్రదం చేయండి.



- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి

**చౌటుప్పల్,జూన్ 8, క్రైమ్ మిర్రర్ :** బీజేపీ పాలనలో సామాన్యుడు బతుకు భారంగా మారిందని, వంటగ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. అధిక ధరలలో పెరుగుదలను నిరసిస్తూ ఈనెల 10 న కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమం కరపత్రాలను సోమవారం చౌటుప్పల్ సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో పేదరికం నిరుద్యోగం పెరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినటువంటి వ్యవహరిస్తుందని, ఎన్నికల సమయంలో ఎలాంటి ధరలు పెంచకుండా, ఎన్నికలు ముగియగానే నెలలో మూడుసార్లు పెట్రోల్,డీజిల్ గ్యాస్ రేట్లు పెంచడం దేశ ప్రజల్ని మోసం చేయడమె అని అన్నారు. ధరల పెరుగుదల పరిస్థితులను ఆసరా చేసుకుని బ్లాక్ మార్కెట్ చేస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నటువంటి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి,ఏఐటీయూసీ పిల్లి శంకర్, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్,టంగుటూరు రాములు, దాసరి అంజయ్య,బద్దుల సుధాకర్,దాసరి యాదయ్య,ఉబ్బు సుదర్శన్,డి కృష్ణ, శంకర్ బాబు,డి.మనోహర్, చింటు పాల్గొన్నారు.

# బైండోవర్‌ను ఉల్లంఘించిన వ్యక్తిపై కేసు నమోదు

- తహసీల్దార్ సమక్షంలో రూ.5 లక్షల పూచీకత్తుతో బైండ్ డౌన్
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- మండల ఎస్ఐ సైదిరెడ్డి

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల:** బైండోవర్ ఉల్లంఘించిన నేరేడుచర్ల పట్టణానికి చెందిన అమరబోయిన లింగయ్య కు తహసీల్దార్ సమక్షంలో రూ.5 లక్షల పూచీకత్తుతో బైం డౌన్ చేయడం జరిగిందని మండల ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల పట్టణానికి చెందిన అమరబోయిన లింగయ్య, తండ్రి రామయ్య అనే వ్యక్తి, కట్ట పల్లవి భర్త శ్రీనివాస రెడ్డి వ్యవసాయ పొలంలో అక్రమంగా ప్రవేశించినందుకు గతంలో క్రైమ్ నెం. 77/2026 కింద కేసు నమోదు చేయబడింది. ఆ కేసులో అమరబోయిన లింగయ్యను సత్ప్రవర్తన నియమావళి కింద రూ.5,00,000/- పూచీకత్తుతో బైండోవర్ చేయడం జరిగిందనీ, బైండోవర్ చేసినప్పటికీ అమరబోయిన లింగయ్య తన ప్రవర్తనలో మార్పు తెచ్చుకోకుండా మళ్లీ కట్ట పల్లవి పొలంలో అక్రమంగా ప్రవేశించడంతో అతనిపై క్రైమ్ నెం. 103/2026 కింద మరోసారి కేసు నమోదు చేశామని తెలిపారు. అమ్మనబోయిన లింగయ్య ప్రవర్తనలో ఎలాంటి మార్పు కనిపించకపోవడంతో సోమవారం నేరేడుచర్ల తహసీల్దార్ సమక్షంలో న అతనిని రూ.5,00,000/- పూచీకత్తుతో బైం డౌన్ చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని తెలిపారు.ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ఏదైనా చట్ట పరమైన సమస్య ఉంటే పోలీస్ వారిని సంప్రదించాలి కానీ చట్ట వ్యతిరేకంగా వ్యవహరించకూడదని తెలిపారు.

# ఎన్నికల విధులు నిర్వహించినా అందని బకాయిలు

- రెండేళ్లు దాటినా వీడని 'బిల్లుల' ముడి
- రూ.4 లక్షల బకాయిలు పెండింగ్.. ఫొటోగ్రాఫర్ల గోడు
- 'ప్రజావాణి'లో అడిషనల్ కలెక్టర్‌కు వినతి



**మంచిర్యాల జూన్ 8 (క్రైమ్ మిర్రర్) :** పార్లమెంట్ ఎన్నికల విధుల్లో రాత్రింబవళ్లు శ్రమించి పనిచేసిన ఫొటో, వీడియో గ్రాఫర్ల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదని మంచిర్యాల నియోజకవర్గ ఫొటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసి రెండేళ్లు గడుస్తున్నా తమకు రావాల్సిన బకాయిలను చెల్లించకపోవడం అన్యాయమన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములును అసోసియేషన్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమయంలో నిబంధనల ప్రకారం నియోజకవర్గ వ్యాప్తంగా తాము అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించామని గుర్తుచేశారు.అయితే తాము చేసిన పనికి సంబంధించిన బిల్లులను అధికారులు ఇప్పటివరకు విడుదల చేయలేదని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మంచిర్యాల నియోజకవర్గానికి చెందిన పలువురు వీడియో,ఫొటోగ్రాఫర్లకు కలిపి ఇంకా సుమారు రూ.4 లక్షల బకాయిలు రావాల్సి ఉందన్నారు. నమ్ముకున్న వృత్తిని పక్కనబెట్టి ప్రభుత్వ విధుల్లో పాల్గొంటే, ఇంతకాలం బిల్లులు ఆపడం వల్ల తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పుల పాలవుతున్నామని బాధితులు వాపోయారు. ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, పెండింగ్‌లో ఉన్న రూ.4 లక్షల బకాయిలను తక్షణమే మంజూరు చేయాలని వేడుకున్నారు. దీనిపై అడిషనల్ కలెక్టర్ స్పందిస్తూ సమస్యను పరిశీలించి త్వరలోనే బకాయిలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు జక్కుల రాజు,కుమారస్వామి, పరమేష్,మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలకు కనీస మద్దతు ధర, మార్కెట్ మౌలిక వసతులు కల్పించాలి

- అమెరికా తో వ్యవసాయ వాణిజ్య ఒప్పందం కార్పొరేట్ సంస్థలు ప్రయోజనాలు కోసం
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్
- పంటల మార్పిడి కి ప్రత్యేక విధానం రావాలి
- రాష్ట్ర రైతు కమీషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పంటల మార్పిడి కోసం ప్రత్యేక విధానం, మద్దతు ధర, మార్కెట్ మౌలిక వసతులు అవసరం అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ రాష్ట్ర రైతు కమీషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం లింగాల క్రాస్ రోడ్డు మేకల ధనలక్ష్మి హాల్ లో జూన్ 8,9 తేదీల్లో రెండు రోజుల జరిగే తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా శిక్షణా తరగతులు ప్రారంభ సభ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ప్రారంభ సభ లో తీగల సాగర్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం అమెరికా తో కుదిరించుకున్న వ్యవసాయ వాణిజ్య ఒప్పందం లో భాగంగా పత్తి దిగుమతి సుంకం జీరో కి తీసుకువచ్చి నలబై లక్షల బెల్ పత్తి దిగుమతి కి అవకాశాలు ఇచ్చింది అన్నారు. పత్తి తోపాటు మొక్కజొన్న, పాలు దిగుమతి కి అవకాశాలు ఇస్తున్నారు అని ఇది భారత రైతులను మరింత దెబ్బ తీస్తుంది అన్నారు . పత్తి, వరి పంట లకు ప్రత్యామ్నాయ పంటల సాగు కు రైతులు ముందుకు రావాలంటే ఇతర పంటలకు కనీస మద్దతు ధర మార్కెట్ మౌలిక వసతులు కల్పించాలి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కి ఇతర, దేశాలు,రాష్ట్రాల నుంచి కూరగాయలు, పండ్లు, వంట నూనెలు దిగుమతి జరుగుతుంది అని మన అవసరాలకు అనుగుణంగా పంటల సాగు చేయాలంటే పంటల ఉత్పత్తులకు బోనస్ ఇవ్వాలని అన్నారు. కేరళలో వ్యవసాయ విధానం రైతులకు మద్దతు గా ఉందని 16 రకాల కూరగాయలు పండ్లు కు గ్రామ పంచాయితీలు కనీస ధర ప్రకటించి కొనుగోలు చేయడం జరుగుతుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కోతులు సమస్య మూలం గా కొని రకాల పంటలు సాగు చేయలేని పరిస్థితి నెలకొంది అని అన్నారు. ఈ శిక్షణా తరగతులు ప్రారంభ సంధర్భంగా రైతు సంఘం జెండా సినీయర్ నాయకులు ఇంజం నాగభూషణం ఆవిష్కరించారు.కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు శీలం పకీరమ్మ, వాసిరెడ్డి ప్రసాద్, ఎస్ కె మీరా, గోడవర్తి నాగేశ్వరరావు సహాయ కార్యదర్శులు , బిక్కసాని గంగాధర్, దీవీల వీరయ్య రావుల రాజబాబు, రైతు సంఘం జిల్లా నాయకులు అంబటి శ్రీనివాస్ రెడ్డి,సిఐటియు జిల్లా నాయకులు బాదావత్ శ్రీనివాసరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ, కార్యదర్శి సకినాల శ్రీనివాసరావు, ఉపేందర్, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు

# కాసర్ల శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం

- ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా

**చౌటుప్పల్, జూన్ 8, క్రైమ్ మిర్రర్ :** కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన కాసర్ల శ్రీనివాస్ రెడ్డిని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా సోమవారం స్థానిక నాయకులతో కలిసి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాసర్ల శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల సంతోషం



వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, ఐతరాజు లింగస్వామి, ఊదరి స్వామి, ఐతరాజు శివ తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు వసూలు చేయడంలో వేగం... సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం..!

- 40 వేల ఇళ్లకు ఒక్క డ్రైనేజీ మిషన్ కూడా లేకపోవడం సిగ్గుచేటు
- ప్రజల ప్రాణాల కంటే అధికారుల నిర్లక్ష్యమే ముఖ్యమా..?
- మాజీ వార్డ్ మెంబర్ ఓం నగర్ అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు మన్నె నవీన్ ముదిరాజ్





**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ జీహెచ్ఎంసీ పరిధిలోని డివిజన్ 121, 122, 123ల్లో సుమారు 40 వేలకుపైగా ఇళ్లు ఉండగా, డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణకు సరిపడా యంత్రాలు లేకపోవడం అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. అని మాజీ వార్డ్ మెంబర్ ఓం నగర్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మన్నె నవీన్ ముదిరాజ్ ఆయన మాట్లాడుతూ... ఉన్న ఒక్క డ్రైనేజీ క్లీనింగ్ మిషన్ కూడా రెండు నెలలుగా పనిచేయకపోయినా, దానిని మరమ్మతు చేయించడంలో అధికారులు విఫలమయ్యారని స్థానికులు మండిపడుతున్నారు.ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల పన్నులు వసూలు చేసే జీహెచ్ఎంసీకి, మూడు డివిజన్ల ప్రజల అవసరాలకు సరిపడా డ్రైనేజీ మిషన్లు ఏర్పాటు చేసే సామర్థ్యం లేదా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రజలు ఫిర్యాదులు చేస్తే ప్రైవేట్ వాహనాలు ఏర్పాటు చేశాం అనే సమాధానం చెప్పడం తప్ప, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమవుతున్నారని ఆరోపిస్తున్నారు. వర్షాకాలం ఇప్పటికే ప్రారంభమైంది. డ్రైనేజీలు పొంగిపొర్లితే, మురుగు నీరు రోడ్లపైకి వస్తే, అంటువ్యాధులు వ్యాపిస్తే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? ప్రమాదాలు జరిగిన తర్వాత హడావుడిగా సమావేశాలు పెట్టడం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పన్నులు కట్టమని ప్రజల వెంటపడే అధికారులు, సమస్యలు పరిష్కరించమంటే ఎందుకు కనిపించరు? అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధి కారులు స్పందించి, డ్రైనేజీ మిషన్లను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని, లేకపోతే ప్రజా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు

# బడి బాట కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయుల సమావేశం



**ఆత్మకూరు(ఎం),జూన్8/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం 2026-27 విద్యా సంవత్సరమునకు స్వాగతం పలుకుతూ మండల వనరుల కేంద్రం ఆత్మకూరు(ఎం)నందు ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి కొత్త మహాదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడం మరియు ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడి పైన ఉన్నదని ప్రధానోపాధ్యాయులను కోరారు. ఎక్కడ కూడా బడి బయట విద్యార్థి ఉండ కూడదని తెలిపారు. అదేవిధంగా 5వ,8వ తరగతి పూర్తిచేసిన విద్యార్థులను సమీప ఉన్నత పాఠశాలలో చేర్పించాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను కోరారు. పాఠశాల ప్రారంభం రోజున 15 వ తేదీన ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు మరియు నోట్ పుస్తకాలు అందజేయాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి,వెంకట్రామిరెడ్డి, రాంబాబు,వెంకట నర్సయ్య, పద్మ,కృష్ణ వేణి,చిత్తరంజన్, తదితర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతు ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం

- ధర్మోజి గూడెంలో ధాన్యం నిల్వ కోసం గోదాం ప్రారంభం
- చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య
- వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

**చౌటుప్పల్,జూన్ 8, క్రైమ్ మిర్రర్:** రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటూ.. అండదండగా ఉంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ధాన్యం నిల్వ కోసం నూతన గోదాంను వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ జువ్వి నర్సింహ్మ లతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం నిల్వ చేసుకునేందుకు వీలుగా నూతన గోదామును ప్రారంభించామన్నారు. ఈ గోదాం సామర్థ్యం దాదాపు లక్ష ధాన్యం బస్తాలు వరకు ఉంటుందన్నారు. త్వరలోనే ధాన్యం కొనుగోలు పూర్తవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, ఐతరాజు లింగస్వామి,ఊదరి స్వామి,ఐతరాజు శివ,ఏపీఎం యాదయ్య, జీపీవో గాలయ్య, బద్రి గణేష్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రపంచ దిగ్గజాలకు విశ్వాసం కలిగేలా "ఫ్యూచర్ సిటీ'

- కాలుష్యం లేని మహానగరంగా కొత్తపట్టణం నిర్మిస్తాం
- జిహెచ్ఎంసి డివిజన్ నాయకులతో కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఫ్యూచర్ సిటీని అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని కారు కూతలు కూసే బీఆర్ఎస్ నేతల మాటలను పట్టించుకోవద్దని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలోని మీర్ పేట, నందిహిల్స్, జిల్లెలగూడ, బడంగ్ పేట, నాదర్ గుల్, బాలాపూర్ డివిజన్ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో మల్లాపూర్ లోని వైఎఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక సమావేశం కేఎల్ఆర్ ఏర్పాటు చేశారు. ఈనెల 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ, స్కిల్ యూనివర్శిటీ భవనాలను ప్రారంభించనున్నారు. అనంతరం జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ శ్రేణులను కేఎల్ఆర్ కోరారు. ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలకు నమ్మకం కలిగేలా ఫ్యూచర్ సిటీని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కాలుష్యం లేని మహానగరంగా మార్చేందుకు గ్రీన్ ఫార్మా, పర్యావరణహితమైన సంస్థలకే అనుమతులు ఇస్తున్నట్లు, మహేశ్వరం నియోజకవర్గానికి మైలురాయి కానున్న ఫ్యూచర్ సిటీలో జరిగే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని కేఎల్ఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏలిమేటి అమరేందర్ రెడ్డి సహా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర డీజీపీ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** డీజీపీ సీ వీ ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మారబోయిన భిక్షపతి యాదవ్, వారి తనయుడు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జ్ ఎమ్. రవికుమార్ యాదవ్ వారిని శాలువా తో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.






## సంస్థాన్ గ్రామాభివృద్ధికి 30 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన బ్యాచ్ 2000-2001 బ్యాచ్ మిత్రులు

**తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి 30 వేల రూపాయలు అందజేత**

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 08(క్రైమ్ మిర్రర్):** తమ ఊరి అభివృద్ధికి తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం ఎల్లప్పుడు చేస్తామని సంస్థాన్ నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 బ్యాచ్ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం తమ బ్యాచ్ మిత్రులంతా కలిసి 30 వేల రూపాయలు నగదు ని పాఠశాల ప్రిన్సిపాల్ కు అందించారు. నారాయణపురం అభివృద్ధి కోసం నూతనంగా ఏర్పాటుచేసిన డెవలప్మెంట్ కమిటీకి30 వేల రూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల తాము పాఠశాల ఆవరణలో సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించుకున్నామని ఆ సందర్భంలో ప్రిన్సిపల్ పాఠశాల అభివృద్ధికి సహకారం అందించాలని కోరినట్లు తెలిపారని అన్నారు.ప్రిన్సిపల్ సూచన మేరకు పాఠశాల అభివృద్ధికి నగదు 30 వేల రూపాయలు నగదు అందజేశామని తెలిపారు. అలాగే తమ బ్యాచ్లో అనారోగ్యంతో ఉన్న వారి కుటుంబాలకు కూడా తమ వంతు సాయం అందజేస్తున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో2000- 2001 బ్యాచ్ మిత్రులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు నాయకులు ఇస్లావత్ దశరథ్ నాయక్, కృష్ణ ముందస్తు అరెస్టు పట్ల ఖండన..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని సోమ వారం రోజు ఉదయం ఎం.సి.పి.ఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ నడిగడ్డ తాండ లోని తన ఇంటి వద్ద ముందస్తు పేరుతో మియాపూర్ పోలీసులు అరెస్టు చేయడాన్ని, సిపిఎం శేరిలింగంపల్లి మండల కార్యదర్శి కృష్ణ ని శాంతినగర్ లోని తన ఇంటి వద్ద నుండి చందనగర్ పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసి పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధికి తరలించడాన్నీ ఎం.సి.పి.ఐ (యు) హైదరాబాద్ నగర్ గ్రేటర్ కమిటీ నాయకులు మైదం శెట్టి రమేష్, తుడుం అనిల్ కుమార్, పల్లె మురళి, వై. రాంబాబు తీవ్రంగా ఖండించారు. శేర్లింగంపల్లి మండల పరిధిలోని అనేక ప్రయాస సమస్యల మీద పోరాటాల నిర్వహిస్తున్న వామపక్ష కార్యకర్తలపై రాష్ట్ర ప్రభుత్వం నిరంకుషత్వాన్ని చాటడం హేమమైన చర్యగా భావించారు. ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రజా ప్రభుత్వమైతే ప్రజల కోసం పోరాడే వారిపై ఇలాంటి అరెస్టు కార్యక్రమాలు చేయడం ఎంతవరకు సభబని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇక్కడ ప్రజల సమస్యలపై నిరంతరం గళం విప్పుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తూ కృషి చేస్తున్నారు. ఇతను సోమ వారం రోజు మియాపూర్ లో జరుగు ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చి ప్రభుత్వం దృష్టిని ఎక్కడ ఆకర్షిస్తాడో అన్న అక్కసుతోనే అరెస్టు చేశారని ఎం.సి.పి.ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ నగర కమిటీ అభిప్రాయపడుతూ, దశరథ్ నాయక్, కృష్ణ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

# పెట్రోల్, డీజిల్, ధరల పెంపు తో ప్రజలపై పెను భారం మోపుతున్న మోడీ సర్కార్

**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జాంగిర్**

**చౌటుప్పల్,జూన్ 8,క్రైమ్ మిర్రర్ :** దేశవ్యాప్తంగా పెట్రోల్,డీజిల్ ధరల పెంపుతో దేశ ప్రజల పెనుబారం మోపుతున్న మోడీ సర్కార్ అని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్ అన్నారు. సోమవారం చౌటుప్పల మండల జనరల్ బాడీ సమావేశానికి అధ్యక్షత వహించిన మండల కార్యదర్శి వర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి మండల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా జాంగిర్ పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తికాగానే డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచి ప్రజలను మరోసారి మోసం చేసిందని అన్నారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరల పెరుగుదల వల్ల అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని అన్నారు. నిత్యవసర ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్,గ్యాస్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అని విరుచుకుపడ్డారు.ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం అని పదే పదే ప్రకటించినది అని గుర్తు చేశారు.ఫలితాలు వచ్చిన నెల రోజులలో ఇప్పటికీ మూడు దఫాలుగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం ఎన్నికల కోసం మోడీ అబద్ధాలు చెబుతున్నారని ప్రజలు భావిస్తున్నారని, ఇది విశ్వాస ఘాతకం, అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో




సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, రాగిరికిష్టయ్య, గడ్డం వెంకటేశం,మండల నాయకులు బోయ యాదయ్య, పొట్ట శ్రీనివాసు, బోధస్ వెంకటేశం, కొండే శ్రీశైలం,కొంతం సుశీల,చెరుకు లక్ష్మమ్మ, చీరిక అలివేలు,పగిళ్ల శశిరేఖ,యాట బాలరాజు,శాఖ కార్యదర్శిలు రత్నం,శ్రీకాంత్, కొంతం శ్రీనివాస్ రెడ్డి, నేరేడు మహేష్ ,జక్కిడి రమణారెడ్డి, మానే సాలయ్య,పల్లె సత్యం, బోదాస్ స్వాతి,ఉప సర్పంచ్ వార్డు మెంబర్ పాలమాకుల పుష్ప, నక్క జయసుధ,జంగం వెంకటమ్మ, సంజీవ,రమేష్, పార్టీ నాయకులు యాట ముత్యాలు,రమేష్, జంగం అంజయ్య, ఫకీర్ పెంటారెడ్డి, చెరుకు అంజయ్య,ఎస్.కె మదర్ వెంకటేశం పాల్గొన్నారు.

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు



- **శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, ఐపీఎస్...**
- **భూ వివాదం పేరుతో చట్టవ్యతిరేక సమావేశం నిర్వహించిన 11 మంది అరెస్ట్.....**
- **ప్రజల్లో భయాందోళనలు సృష్టించిన వారిపై కేసు నమోదు....**

**గచ్చిబౌలి క్రైమ్ మిర్రర్ :** గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడ ప్రాంతంలో భూ వివాదం నేపథ్యంలో చట్టవ్యతిరేకంగా గుమికూడి ప్రజల్లో భయాందోళనలు సృష్టించిన 11 మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. 07-06-2026 తేదీన నానక్‌రామ్‌గూడ ప్రాంతంలోని ఓ స్థలంలో భూ వివాదానికి సంబంధించి 10 నుంచి 15 మంది వ్యక్తులు చట్టవ్యతిరేకంగా గుమికూడి స్థానిక ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం గచ్చిబౌలి పోలీసులకు అందింది. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, 11 మంది వ్యక్తులు చట్టవ్యతిరేక సమావేశంగా ఏర్పడి దౌర్జన్యంగా ప్రవర్తిస్తూ ప్రజా శాంతికి భంగం కలిగిస్తున్నట్లు గుర్తించారు. అక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నించగా, వారు సరైన సమాధానం ఇవ్వకుండా పోలీసుల విధుల నిర్వహణకు ఆటంకం కలిగించారు. దీంతో పోలీసులు తక్షణ చర్యగా వారిని అదుపులోకి తీసుకుని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో నానక్‌రామ్‌గూడ పరిధిలోని జనచైతన్య కంపెనీకి సంబంధించిన భూ వివాదం నేపథ్యంలో ఆ కంపెనీలో పనిచేసే శివప్రసాద్, శ్రీకాంత్ గౌడ్‌లు భూ వివాదాన్ని సెటిల్ చేసేందుకు కొంతమందిని అక్కడికి పిలిపించినట్లు వెల్లడైంది. అదుపులోకి తీసుకున్న వారిలో హర్విందర్ సింగ్, సూర్జీత్ సింగ్, మేరాజ్, జగదీష్ సింగ్, హరిప్రీత్ సింగ్, సిమ్రంజిత్ సింగ్, ఉపేందర్ సింగ్, చరణ్ సింగ్, బల్వేందర్ సింగ్, మన్మీత్ సింగ్ తదితరులు ఉన్నారు. వీరిలో నలుగురు నిందితులపై గతంలో కూడా క్రిమినల్ కేసులు నమోదై ఉన్నట్లు విచారణలో తేలింది. ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం, చట్టవ్యతిరేక సమావేశం నిర్వహించడం, ప్రజా శాంతికి భంగం కలిగించడం, అలాగే పోలీసుల విధుల నిర్వహణకు ఆటంకం కలిగించినందుకు నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ ఎస్) సెక్షన్లు 189, 132, 270 కింద కేసు నమోదు చేసి న్యాయస్థానానికి తరలించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, ఐపీఎస్... మాట్లాడుతూ, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలు, చట్టవ్యతిరేక సమావేశాలు, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే చర్యలను సైబరాబాద్ పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోరని హెచ్చరించారు. భూ వివాదాలు లేదా ఇతర ఆస్తి సంబంధిత సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లోనే పరిష్కరించుకోవాలని సూచించారు. భూ వివాదాల పేరుతో బలప్రయోగం, బెదిరింపులు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# బడిబాట కార్యక్రమానికి విశేష స్పందన

**28 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరిక**



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 08(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెరువు గ్రామంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సహకారంతో నిర్మాణంలో ఉన్న నూతన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికలను పెంపొందించేందుకు సోమవారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకసేన ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలువురు ప్రజాప్రతినిధులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళా సంఘాల నాయకులు గ్రామ పెద్దలు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను కలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, ఆధునిక వసతులు, విద్యార్థులకు లభించే ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించగా,ఒక్కరోజే 28 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పొందడం ఆనందకర విషయమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక సేవకుడు,బీజేపీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను పొందాలనే లక్ష్యంతో మన గ్రామంలో గతంలో ఉన్న ఒకే గది ఒకే ఉపాధ్యాయుడు ఉండడం వలన స్తోమత లేని వారు కూడా అప్పులు చేసి మరి పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్న తరుణంలో మేము అలందిచారు గ్రామంలో ఎప్పటికైనా ఐదు తరగతి గదులతో కూడిన పాఠశాలను నిర్మాణం చేపట్టాలని దృఢ సంకల్పంతో ఈ ఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్న దృష్టికి తీసుకువెళ్లగానే ఆయన సానుకూలంగా స్పందించి సహృదయంతో మన గ్రామంలో పాఠశాలను నిర్మిస్తున్నందుకు గ్రామ ప్రజలందరికీ తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము, ప్రభుత్వ పాఠశాలను ఆదర్శ విద్యాలయంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కవిత స్వామి యాదవ్ పాలకవర్గ సభ్యులు వంటల సువర్ణ గణేష్ యాదవ్, సుర్వి లింగస్వామి గౌడ్, గుండు లింగస్వామి గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్, పాఠశాల చైర్మన్ సుర్వి అలివేలు, మహిళా సంఘాల నాయకురాలు సుర్వి పారిజాత, అంతటి సురేష్ గౌడ్, గ్రామ పెద్దలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# ప్రభుత్వ విద్యాలయాల బలోపేతానికి కృషి చేయాలి

**రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి కొండల్ యాదవ్**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను బలోపేతం చేయాలని రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, పోతేపల్లి సర్పంచ్ తగుళ్ల కొండల్ పిలుపునిచ్చారు. సోమవారం వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోతేపల్లి గ్రామం నుంచి సుమారుగా 20 మంది విద్యార్థులు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో.. మరో 20 మంది విద్యార్థులు వెల్దండ ప్రభుత్వ కళాశాలలో జాయిన్ అవుతున్నారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపుతున్న తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలోని వసతులపై సర్పంచ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, లెక్చరర్ శివ ప్రసాద్ మరియు వార్డ్ నంబర్ మార్కండేయ, ముంత మల్లేష్, వరుణ్ కుమార్, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శిల్పా అవెన్యూ కాలనీ ప్లాట్ నెం. 83, రోడ్ నెం. 3లో మార్టేజ్ నిబంధనల ఉల్లంఘనలపై సమగ్ర విచారణ జరపాలి

**మొదటి అంతస్తు వినియోగంపై జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి సారించాలి**

**హరివిల్లు అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు,కాలనీ ప్రజలు**



**కూకట్ పల్లి, జూన్ 08 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, వసంతనగర్ డివిజన్ పరిధిలోని కల్వరి టెంపుల్ సమీపంలో గల శిల్పా అవెన్యూ కాలనీలో, ప్లాట్ నెం. 83, రోడ్ నెం. 3 వద్ద నిర్మితమవుతున్న అపార్ట్‌మెంట్‌కు సంబంధించి గత కొంతకాలంగా పలు వివాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని హరివిల్లు అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు.అసోసియేషన్ సభ్యుల ఆరోపణల ప్రకారం సోము అనిల్ కుమార్ రెడ్డి తనను ఆంధ్రప్రదేశ్‌లోని ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, వై.స్ షర్మిల కి, ఏఐసీసీ సభ్యులు రుద్రరాజు కి అత్యంత ఆప్తుడుగా ఉదయగిరి నుంచి కాంటెస్ట్ చేసిన ఎమ్మెల్యేగా ప్రచారం చేసుకుంటూ, రాజకీయ అనుబంధాలను ప్రస్తావిస్తూ మొదటి అంతస్తును వినియోగిస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే, భవన నిర్మాణంలో భాగస్వాములుగా ఉన్న ఇతరులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, నిర్మాణ పనులు పూర్తయ్యే ప్రక్రియ ఆలస్యమవుతోందని, నిర్మాణానికి అవసరమైన ఆర్థిక, పరిపాలనా అంశాల్లో నిర్మాణానికి సహకరించకపోవడం కాకుండా అసోసియేషన్ సభ్యులకి ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఎగ్గొట్టే ఆలోచనతో తన భార్యను ముందుకు తీసుకొస్తూ సమస్యలు పరిష్కారం కాకుండా వివాదాలు లేపుతున్నాడని ఆరోపిస్తున్నారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మార్టేజ్ నిబంధనలకు విరుద్ధంగా మొదటి అంతస్తు వినియోగం జరిగి ఉంటే, జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే విచారణ జరిపి అవసరమైతే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఒకవేళ నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే, మార్టేజ్ నిబంధనల అమలు వరకు మొదటి అంతస్తు వినియోగంపై తగిన పరిపాలనా చర్యలను కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ సభ్యుల అభిప్రాయం ప్రకారం, ఈ వ్యవహారంలో జీహెచ్ఎంసీ ఆదాయానికి, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే అంశాలు ఉన్న కారణంగా అవసరమైతే మార్టేజ్ ఆస్తిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చట్టం ముందు అందరూ సమానమే అన్న నమ్మకం ప్రజల్లో పెంపొందే విధంగా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.



# పల్లెర్లలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం),జూన్8/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో సోమవారం రోజున తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యవరణలో భాగంగా 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ తండా మంజుల నరసింహ గౌడ్ వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధికారులు తహసీల్దార్ లావణ్య ఎంపీడీఓ రాములు నాయక్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ఈ పథకాలను అమలుపరిచే విధానాలను గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఐసీడీఎస్ సూపర్వైజర్,హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎంలు,అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు,వివోఏలు,ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామపంచాయతీ సిబ్బంది,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కొలను శంకర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్థాయిని విస్మరించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని అగౌరవపరిచేలా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించి వెంటనే సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తే వాటికి సమాధానం ఇవ్వకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో కేంద్ర మంత్రిగా కృషి చేస్తున్న కిషన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదని వెంటనే కేంద్ర మంత్రిపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కొలను శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు.



# ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న రాజు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణానికి చెందిన "జ్యోతి" దినపత్రిక రిపోర్టర్ రాజు ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాళహస్తిలో శుక్రవారం జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు మరియు జ్యోతి పత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ దినోత్సవ కవి సమ్మేళనం జాతీయ వాగ్దేవి పురస్కారాలతో పాటు ఉత్తమ జర్నలిస్టులకు అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సలహాదారులు శాసనమండలి మాజీ చైర్మన్ మహమ్మద్ అహ్మద్ షరీఫ్ శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టె సాయి కుమార్ చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్లప్పుడూ సమాజ హితం కోరుకునేవారు జర్నలిస్టులు మొదటివారని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న బోల్లె రాజును స్నేహితులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# సమస్యల పరిష్కారానికి బోయపల్లి నిరంతర కృషి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం నాదర్గుల్ డివిజన్ 57, అల్మాస్గూడ శేషాద్రి నగర్ కాలనీలో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రోడ్డు సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. కాలనీలో 87 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, శేషాద్రి నగర్ కాలనీ ప్రెసిడెంట్ కాస సోమయ్య స్థానిక నాయకులతో కలిసి పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ?నాదర్గుల్ డివిజన్-57 పరిధిలో బోయపల్లి రాఘవేందర్ రెడ్డి నిరంతరం స్థానిక సమస్యల పరిష్కారం కోసం, శేషాద్రి నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకై ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదింపులు జరుపుతూ, నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ఫలితంగానే సీసీ రోడ్డు పనులు రూపుదాల్చాయని కాలనీ వాసులు మరియు స్థానిక నాయకులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ?ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు నవారు మల్లారెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, కాలనీ ప్రెసిడెంట్ కాస సోమయ్య, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, శంకర్, రాకేష్, శంకర్, లక్ష్మీకాంత్ రెడ్డి, జగత్ రెడ్డి, మహేష్, వెంకటేష్ గుప్తా, చంద్రశేఖర్ తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే : నిశ్శబ్ద లక్షణాల నుంచి స్కార్లెస్ చికిత్స వరకు డా. సుబోధ్ రాజు..

**డైరెక్టర్ హెచ్ వో డి, న్యూరోసర్జరీ, ఏ ఐ జి హాస్పిటల్స్ గ్రూప్..**

**గచ్చిబౌలి క్రైమ్ మిర్రర్ :** ప్రతి సంవత్సరం జూన్ 8వ తేదీన నిర్వహించే వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే మనకు ఒక ముఖ్యమైన సందేశం ఇస్తుంది మెదడు కట్టుకు ప్రారంభ గుర్తింపు, సకాలంలో రోగనిర్ధారణ మరియు అధునాతన చికిత్స అత్యంత కీలకం. భారతదేశంలో మెదడు మరియు సెంట్రల్ నెర్వస్ సిస్టమ్ ట్యూమర్ల భారం క్రమంగా పెరుగుతోంది. గ్లోబో కాన్ 2022 అంచనాల ప్రకారం, భారతదేశంలో 32,000కి పైగా కొత్త మెదడు, సి ఎన్ ఎస్ క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి మరియు సుమారు 28,000 మరణాలు సంభవించాయి. రాబోయే సంవత్సరాల్లో దేశంలో మొత్తం క్యాన్సర్ భారం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అందువల్ల అవగాహన మరియు ప్రత్యేక చికిత్సకు ప్రాప్యత మరింత ముఖ్యం అవుతోంది. మెదడు ట్యూమర్లు అన్ని వయసుల వారినీ ప్రభావితం చేయవచ్చు. అవి సౌమ్య (బెనైన్) లేదా ప్రాణాంతక (మాలిగ్నెంట్) కావచ్చు, నెమ్మదిగా పెరిగేవి లేదా వేగంగా వ్యాపించేవి కావచ్చు. కానీ సౌమ్య ట్యూమర్ కూడా మెదడులోని కీలక ప్రాంతాలపై ఒత్తిడి చేస్తే ప్రమాదకరం కావచ్చు. ప్రధాన సవాలు ప్రారంభ లక్షణాలు తరచుగా స్ట్రెస్, మైగ్రేన్, వయసు సంబంధిత సమస్యలు లేదా జీవనశైలి వల్ల వచ్చే అలసటగా తప్పుగా భావించి విస్మరించబడతాయి. ఎప్పుడూ విస్మరించకూడని రెడ్ ఫ్లాగ్స్ (హెచ్చరిక సంకేతాలు) కొత్తగా వచ్చి, నిరంతరం ఉండి, క్రమంగా తీవ్రతరం అయ్యే తలనొప్పి (ముఖ్యంగా ఉదయం ఎక్కువగా ఉంటే)పెద్దవారిలో మొదటిసారి వచ్చే సీజర్ (మూర్ఛ)

- కారణం లేని పదేపదే వాంతులు
- మసక దృష్టి లేదా డబుల్ విజన్
- వినికిడి నష్టం, సమతుల్యత లోపం



- శరీరం ఒకవైపు బలహీనత లేదా తిమ్మిరు
- మాట్లాడటం లో తత్తర, జ్ఞాపక సమస్యలు వ్యక్తిత్వ మార్పులు, కారణం లేని మగత

ముఖ్యం గా భయపడకూడదు, కానీ ఆలస్యం చేయకుండా వైద్య సలహా తీసుకోవాలి. ఆధునిక లిఎం ఆర్ ఐ మరియు సి టి స్కానింగ్‌లు మెదడులోని సమస్యలను త్వరగా గుర్తించి సరైన చికిత్స మార్గం నిర్ణయించడంలో సహాయపడతాయి. ఆశాకిరణం: మెదడు ట్యూమర్ చికిత్సలో భారీ మార్పులు వచ్చాయి. గతంలో ప్రజలు క్రానియోటమీ (పుర్రె తెరవడం) గురించి భయపడేవారు. ఇప్పుడు న్యూరోసర్జరీ చాలా ఖచ్చితమైనది, కనీస ఇన్వేసివ్‌లి మరియు వ్యక్తిగతీకరించినది. ట్యూమర్ రకం, పరిమాణం మరియు స్థానం బట్టి మైక్రోసర్జరీ, ఎండోస్కోపిక్ సర్జరీ, ఇమేజ్-గైడెడ్ నావిగేషన్, ఫోకస్డ్ రేడియేషన్ వంటిలి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ప్రధాన పురోగతి: జాప్ ఎక్స్ న్యూరో రేడియో సర్జరీ వంటి స్టీరియోటాక్టిక్ న్యూరో-రేడియోసర్జరీ. ఇది ఎలాంటి కోత లేకుండా, పుర్రె తెరవకుండా, సబ్-మిల్లీమీటర్ ఖచ్చితత్వంతో ట్యూమర్‌పై ఫోకస్డ్ రేడియేషన్ అందిస్తుంది. ఎంపిక చేసుకున్న రోగులకు డే-కేర్ చికిత్స, త్వరగా కోలుకోవడం సాధ్యమవుతుంది. ఈ వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే సందేశం లక్షణాలను త్వరగా గుర్తించండి, నిపుణుల సలహా తీసుకోండి. ఆధునిక సాంకేతికత మెదడు ట్యూమర్ చికిత్సను సురక్షితం, ఖచ్చితం మరియు తక్కువ బాధాకరంగా చేస్తోంది.

# భువనగిరి బస్టాండ్- నల్లగొండ ప్రధాన రహదారిని విస్తరించండని ఎమ్మెల్యేకి వినతిపత్రం

**ప్రజా పాలన వార్డు సభలకు నిరసనల సెగ**

**కౌన్సిలర్లను నిలదీసిన రోడ్డు బాధితులు**

**ఆత్మకూరు(ఎం),జూన్8/క్రైమ్ మిర్రర్:** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి పట్టణ అభివృద్ధి పట్ల ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్నా మొదటి ప్రాధాన్యతగా బస్టాండ్ - నల్లగొండ ప్రధాన రహదారిని వెంటనే విస్తరించాలని హైదరాబాద్ చౌరస్తా నుండి నల్గొండ చౌరస్తా రోడ్డు బాధితులు డిమాండ్ చేశారు. 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక ముగింపు సమావేశాల వార్డు సభలు సోమవారం స్థానిక 22, 23వ వార్డులలో జరగగా వాటికి నలగొండ చౌరస్తా- హైదరాబాద్ చౌరస్తా రోడ్డు బాధితుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఎన్నికలకు ముందు కల్లబొల్లి మాటలు, కపట వాగ్దానాలతో నమ్మించి ఓట్లు దండుకుని, గెలిచినంక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడం ఎంత మాత్రం సమంజసం కాదని రోడ్డు బాధిత సంఘం నాయకులు గాయపాక పృథ్వీరాజ్,బెండ కిరణ్ లు విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సైతం ఎవరికి ఎక్కువ నష్టం జరగకుండా, ప్రజల అభీష్టం మేరకు రోడ్డు విస్తరణ చేపడతామని మాటిచ్చారని తెలిపారు. కొంతమంది కౌన్సిలర్లు విస్తరణ కుదింపుకు కృషి చేస్తామని తమ మేనిఫెస్టోలో సైతం ప్రకటించారని తెలిపారు. కొంతమంది పేరుకే పెద్ద నాయకులని పేదల బతుకులు రోడ్డు పాలవుతున్న కనికరం చూపకపోవడం అన్యాయమన్నారు. పాలకులకు నిజమైన చిత్తశుద్ధి ఉంటే పట్టణ ప్రజల తీవ్రమైన ఇబ్బందులను తీర్చడానికి బస్టాండ్ -నల్లగొండ ప్రధాన రహదారిని వెంటనే విస్తరించాలని డిమాండ్ చేశారు. ఇంతటి ప్రాముఖ్యమైన అత్యవసరమైన నల్లగొండ ప్రధాన రహదారిని వదిలి, ఈ చిన్న లింకు రోడ్డును 60 ఫీట్లకు విస్తరించి పేదల బతుకులు రోడ్డు పాలు చేస్తామనడం ఎవరి స్వార్థ ప్రయోజనాల కోసమని ప్రశ్నించారు. గత ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి



పట్టణంలో రెండు ప్రధాన రోడ్లను విస్తరించినప్పటికీ అఖిలపక్ష నేతలతో,బాధితులతో నేరుగా సంప్రదించి ఎవరికీ ఎలాంటి నష్టం జరగకుండా విస్తరించారని కొనియాడారు. ప్రస్తుత ఎమ్మెల్యే మాత్రం బాధితులతో మాట్లాడకుండా రోడ్డుకు సంబంధం లేని,సొంత పార్టీ వ్యక్తుల సలహాలతో ముందుకెళ్లడం తీవ్ర విచారకరమన్నారు. 22,23,24,25,9 వార్డుల ప్రజలు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతునిచ్చి గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయవద్దని కోరారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పాలకులు కళ్ళు తెరిచి తమను నమ్మిన ప్రజలను మోసం చేయకుండా మొదటి ప్రాధాన్యతగా నల్లగొండ బస్టాండ్ ప్రధాన రహదారి విస్తరణ చేపట్టాలని, లేదు పేదలపైనే మా పోరాటం అనుకుంటే ఈ రోడ్డు విస్తరణ 30 ఫీట్లకు కుదించాలని కోరారు. ఈ మేరకు 22,23వ వార్డు కౌన్సిలర్లకు మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు, 26 వార్డ్ కౌన్సిలర్ చీమల రాజుకు, కోఆప్షన్ సభ్యుడు కౌసర్ కు వినతిపత్రం సమర్పించగా వారు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయపాక పరమేశ్వర్, బుచ్చాల స్వామి, గాయపాక వెంకటేష్, బర్రె ఈశ్వరమ్మ, బొట్టు నవీన్, సుజాత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.